క్లుప్తంగా

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



మాట్లాడుతున్న దావ వసంత

జగిత్యాలరూరల్: ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత అన్నారు. జగిత్యాల రూరల్ మండలం తక్కళ్లపల్లిలో శనివారం బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లి తిరిగి బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కేసీఆర్ హయాంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాయన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆనంద రావు, నాయకులు గంగారెడ్డి, లింగన్న, శంకర్, మహేశ్, రజిని, సుమలత పాల్గొన్నారు.

మితిమీరిన వేగం ప్రాణాలకు ప్రమాదం



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై

సారంగాపూర్: మితిమీరిన వేగంతో వెళ్తే ప్రాణాలకే ప్రమాదమని సారంగాపూర్ ఎస్సై దత్తాద్రి అన్నారు. రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు శనివారం రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. సాంస్కృతిక సారధి కళాకారుల ప్రదర్శనలు విద్యార్థులను ఆలోచింపజేసాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వై. రమేశ్‌బాబు, ట్రైనీ ఎస్సై రవికుమార్, మాజీ వైస్‌ఎంపీపీ కోండ్ర రాంచంద్రారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం



దరఖాస్తులు పరిశీలిస్తున్న తహసీల్దార్

మల్లాపూర్: సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందిస్తామని తహసీల్దార్ వీర్‌సింగ్ అన్నారు. మండలంలోని కొత్తదాంరాజుపల్లిలో శనివారం పర్యటించి గ్రామసభ దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయప మాట్లాడుతు ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు పథకాలల్లోని కొత్తగా రేషన్‌కార్డులకు గ్రామసభలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇళ్ల వద్దకి వెళ్లి పరిశీలిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌ఐ సురేశ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు స్థల పరిశీలన



పెగడపల్లిలో స్థలం పరిశీలిస్తున్న అధికారులు

పెగడపల్లి: మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న విద్యుత్ సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు రెవెన్యూ అధికారులు కేటాయించిన ప్రభుత్వ భూమిని డీఆర్డీవో అధికారులు శనివారం పరిశీలించారు. ప్రధాన మంత్రి కిసాన్ ఊర్జ సురక్ష ఎవం ఉత్థాన్ మహాభియాన్ పథకంలో భాగంగా మండలంలో ఐదు ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు ఒక ప్లాంట్ కోసం నందగిరి విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో భూమిని కేటాయించినట్లు ఏపీఎం సమత తెలిపారు. అడిషనల్ డీఆర్డీవో చరణ్‌దాసు, రెడ్‌కో సంస్థ ఏడీవో లక్ష్మీకాంతరావు, డీపీఎం మల్లేశం, సర్వేయర్ తనూజారాణి పాల్గొన్నారు.

కిరాణ వర్తక సంఘ నాయకులతో సమావేశం

కోరుట్ల/కోరుట్లటౌన్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం కిరాణ వర్తక సంఘ సభ్యులతో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ కవర్ల వ్యతిరేకంగా మొదటి అడుగు అనే అంశంపై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వినియోగంతో వచ్చే అనారోగ్య సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో కిరాణ వ్యాపార సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు ప్రతీ ఒక్కరి బాధ్యత

జగిత్యాల/జగిత్యాలరూరల్/కోరుట్ల/రాయికల్/సారంగాపూర్/కథలాపూర్/మల్లాపూర్/ఇబ్రహీంపట్నం/వెల్గటూర్/పెగడపల్లి: ఓటు హక్కు ప్రతీ ఒక్కరి బాధ్యత అని పలువురు వక్తలు అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా వ్యాప్తంగా ర్యాలీలు నిర్వహించారు. జగిత్యాలలో కండ్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు ముగ్గులు వేసి అలరించారు. కోరుట్లలో ఆర్డీవో జీవాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ నుంచి నంది చౌరస్తా వరకు జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమాల్లో అధికారులు, పోలీసులు, ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు, కళాశాలల కరస్పాండెంట్లు, ప్రిన్సిపాల్స్, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



జగిత్యాల: విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న డీఈవో



కోరుట్లలో మాట్లాడుతున్న ఆర్డీవో జీవాకర్ రెడ్డి



కథలాపూర్‌లో ఓటరు ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, విద్యార్థులు



కండ్లపల్లి మోడల్ స్కూల్‌లో ఓటరు ప్రతిజ్ఞ చేస్తున్న టీచర్లు



రాయికల్‌లో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ హన్మండ్లు



సారంగాపూర్‌లో అవగాహన కల్పిస్తున్న అధికారులు



పెగడపల్లిలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, సిబ్బంది



ఇబ్రహీంపట్నంలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, అధికారులు

భీంరాజ్‌పల్లి మాజీ సర్పంచ్ మృతి



నర్సవ్వ(ఫైల్)

గొల్లపల్లి: మండలంలోని భీంరాజ్‌పల్లి గ్రామ మాజీ సర్పంచ్ కందుకూరి నర్సవ్వ (75) అనారోగ్యంతో శనివారం మృతిచెందారు. వయోభారంతో కొంతకాలంగా బాధపడుతున్న నర్సవ్వ.. జగిత్యాలలోని తన నివాసంలో మృతిచెందారు. ఆమె మృతితో గ్రామం, మండల ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భీంరాజ్‌పల్లి సర్పంచ్‌గా 1995 నుంచి 2000 వరకు పనిచేసి ప్రజల మన్ననలు పొందారు. అంత్యక్రియల్లో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, ప్రముఖ న్యాయవాదులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, మండల ప్రజలు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు మంజూరు చేయాలని ఎమ్మెల్సీకి వినతి



ఎమ్మెల్సీకి వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

రాయికల్: మండలంలోని ఇటిక్యాలలో నివేదిత అనాథాశ్రమం నుంచి మల్లాపూర్ మండలం సాతారం–గుండంపల్లి పొలిమేర వరకు బీటీరోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఇటిక్యాల గ్రామస్తులు శనివారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. నిధులు మంజూరు చేస్తామని ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు కొమ్ముల ఆదిరెడ్డి, నల్ల గంగారెడ్డి, సామల్ల వేణు, మిట్టపల్లి రాంరెడ్డి, స్వామిరెడ్డి, రాజిరెడ్డి, నర్సారెడ్డి పాల్గొన్నారు.

10 జీపీఏ సాధిస్తే ప్రత్యేక బహుమతులు



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజయ్

కోరుట్ల రూరల్: మున్సిపల్ పరిధిలోని యెఖీన్‌పూర్ ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో వసతులను అడిగి తెలుసుకున్నారు. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. సిలబస్ పూర్తయిందా తెలుసుకున్నారు. పదో తరగతిలో 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు తానే స్వయంగా ప్రత్యేక బహుమతులు అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, మాజీ వైస్ ఎంపీపీ కాశిరెడ్డి మోహన్ రెడ్డి, హెచ్‌ఎం మార్గం రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ రాజా బహదూర్ వెంకట రామిరెడ్డి విగ్రహావిష్కరణ

మెట్‌పల్లి: పట్టణంలోని మార్కెట్ యార్డు ఎదురుగా ఏర్పాటు చేసిన శ్రీ రాజా బహదూర్ వెంకట రామిరెడ్డి విగ్రహాన్ని శనివారం రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు పలువురు నాయకులు పాల్గొని నివాళి అర్పించారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పెర వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్, బీజేపీల డ్రామాలను ప్రజలు నమ్మరు



భూమిపూజ చేస్తున్న జువ్వాడి నర్సింగరావు

మల్లాపూర్: కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుంటే ఓర్వలేక బీఆర్‌ఎస్, బీజేపీలు చేస్తున్న డ్రామాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. మండల కేంద్రంతో పాటు రత్నాపూర్, కుస్తాపూర్, వేంపల్లి–వెంకట్రావ్‌పేట, చిట్టాపూర్, గుండంపల్లి, సాతారం, రేగుంట, గొర్రెపల్లి, ముత్యంపేట గ్రామాల్లో శనివారం పలు అభివృద్ధి పనులు ప్రారంభించి మాట్లాడారు. ప్రజలు, రైతులకు ఇచ్చిన హామీలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. పదేళ్లల్లో ప్రజలు వంచించిన బీఆర్‌ఎస్‌ను ఎన్నికల్లో బుద్ధి చెప్పినా తీరు మార్చుకోవడం లేదన్నారు. ప్రజలు, రైతులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని బీఆర్‌ఎస్, బీజేపీల కుట్రలను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో గట్టిగా తిప్పికొట్టాలన్నారు. కార్యక్రమాల్లో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడపుల పుష్పలత, వైస్ చైర్మన్ ఇట్టెడి నారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ నల్ల రాజన్న, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు పూండ్ర శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహం ఏర్పాటు చేయాలి



ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

జగిత్యాల: జిల్లా కేంద్రంలోని టీచర్స్ భవన్‌లో సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు పీఆర్టీయూ నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బోయినిపల్లి ఆనందరావు, యాళ్ల అమర్‌నాథ్‌రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు ఏవీఎన్.రాజు, జమున, ప్రభాకర్, శ్రీదేవి, విద్యాదేవి పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్ నిజాయితీ



సెల్‌ఫోన్‌ను అప్పగిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

జగిత్యాలక్రైం: పట్టణంలోని కొత్తబస్టాండ్ వద్ద ఆటో నడుపుతూ జీవించే సలీం శనివారం తన నిజాయితీని చూపించి ట్రాఫిక్ పోలీసులతో శభాష్ అన్పించుకున్నారు. ఆటోడ్రైవర్ సలీం శనివారం ఉదయం మెట్‌పల్లికి కిరాయికి వెళ్లాడు. ప్రయాణికులను దింపి వస్తుండగా మెట్‌పల్లికి చెందిన పాటిగంటి దివ్య మెట్‌పల్లి నుంచి కోరుట్ల వరకు ఆటోలో ప్రయాణించింది. జగిత్యాలకు వచ్చి ఆటో క్లీన్ చేస్తుండగా మొబైల్ ఫోన్ దొరికింది. దీంతో మొబైల్‌ను తీసుకెళ్లి జగిత్యాల ట్రాఫిక్ పోలీసులకు అప్పగించగా ఫోన్ నంబర్ ఆధారంగా దివ్య ఫోన్‌గా గుర్తించి ట్రాఫిక్ పోలీసులు వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ సలీంను ట్రాఫిక్ ఎస్సై మల్లేశం, ఏఎస్సై సందాని, హెడ్‌కానిస్టేబుల్ రవీందర్‌రెడ్డి అభినందించారు.



జగిత్యాలటౌన్: బల్దియా నీటిసరఫరా అధికారుల నిర్లక్ష్యంతో నల్లా నీరు వృథాగా పోతోంది. లక్షలాది రూపాయలు వెచ్చించి నీటిని సరఫరా చేస్తున్న బల్దియా నిర్వహణ లోపంతో నీరంతా నేలపాలవుతోంది. పట్టణంలోని ధరూర్ క్యాంపు స్కూల్ వద్ద నల్లా నీరు వృథాగా పోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. నల్లాలకు క్యాప్‌లు బిగించి నీటి వృథాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
చిరంజీవి,మున్సిపల్ కమిషనర్, జగిత్యాల సెల్ నంబర్: 9849905877

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

ధర్మపురి: ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు బోనగిరి దేవయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం తపస్ నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించి మాట్లాడారు. పెండింగ్ డీఏలతో పాటు నూతన పీఆర్సీని వెంటనే అమలు చేసి పదోన్నతులను త్వరగా చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌రావ్, జిల్లా బాధ్యులు బండి మహేశ్, కాశెట్టి రమేశ్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాశెట్టి శ్రీనివాస్, కనపర్తి సంతోష్ తదితరులున్నారు.

హిందూ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణే ధ్యేయం



భరతమాత పూజ కార్యక్రమంలో నాయకులు

రాయికల్: హిందూ సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణే ధర్మజాగరణ ధ్యేయమని ధర్మజాగరణ ప్రముఖ్ సురేందర్ అన్నారు. శనివారం రాయికల్ మండలం కిష్టంపేటలో ధర్మజాగరణ సమితి ఆధ్వర్యంలో భరతమాతకు పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని ప్రతి ఒక్కరు కాపాడాలని కోరారు. హిందువుల్లో చైతన్యం నింపేందుకు గ్రామగ్రామన భరతమాత హారతి కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.కార్యక్రమంలో సభ్యులు గంగారెడ్డి, బోగ హరి, కృష్ణ, భరత్, బోగ సంతోష్, పొట్టవత్తిని గంగాధర్, నరేందర్, నవీన్, మధుకృష్ణ, రమేశ్, శ్రీనివాస్, తిరుపతిగౌడ్ పాల్గొన్నారు.

పాఠశాల క్యాలెండర్ ఆవిష్కరణ

ఇబ్రహీంపట్నం: మండలంలోని వర్షకొండ ప్రాథమిక పాఠశాల క్యాలెండర్లను గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి సల్వాల శంకర్ తన సొంత ఖర్చులతో ప్రింట్ చేయించారు. శనివారం ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అచ్చె విజయ్‌భాస్కర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు,పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

మెట్‌పల్లిరూరల్:మెట్‌పల్లి మండలం కోనరావుపేటలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి వారి సహాయంతో స్థానిక రెడ్డి సంఘం సభ్యులు శనివారం ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయించారు.120 మంది శిబిరానికి తరలిరాగా,ఇందులో షుగర్,బీపీ,2డీ ఎకో పరీక్షలు చేశారు.ఈ కార్యక్రమంలో వైద్యుడు శ్రీకాంత్,రెడ్డి సంఘ సభ్యులు సతీశ్‌రెడ్డి,చిన్నారెడ్డి, ప్రశాంత్,గంగారెడ్డి,వీడీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన యువకుడి మృతి

వెల్గటూర్ :రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న యువకుడు మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం.. ఎండపల్లి మండల కేంద్రానికి చెందిన సూర ఉదయ్ కిరణ్ (24) ఈనెల 21న తన స్నేహితుడు కనుకుట్ల రవితేజతో కలిసి ద్విచక్రవాహనంపై కొండాపూర్ వెళ్తున్నాడు. గ్రామ శివారులో బైక్ అదుపు తప్పి కింద పడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతడిని కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. అప్పటినుంచి చికిత్స పొందుతున్న కిరణ్ శనివారం మృతిచెందాడు. కిరణ్ తండ్రి కుమారస్వామి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తునట్లు ఎస్సై ఉమాసాగర్ తెలిపారు.

ప్రత్యేక నిధులతో పట్టణ అభివృద్ధి

• ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల: పట్టణాభివృద్ధే ధ్యేయంగా ముందుకెళ్తున్నామని, ప్రతి వార్డులో సీసీరోడ్లు, డ్రెయినేజీలు ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని 41, 44, 9వ వార్డులో అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జగిత్యాల పట్టణాన్ని ప్రత్యేక నిధులతో ఎంతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గిరి నాగభూషణం, కమిషనర్ చిరంజీవి పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని ర్యాలీ

మెట్‌పల్లి: ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పట్టణంలో శనివారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. డప్పులతో ర్యాలీగా ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి అక్కడ అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పును పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి వర్గీకరణను అమలు చేసి మాదిగ, ఉప కులాలను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉల్లెందుల గంగారాం, శశికుమార్, బర్ల రమేష్, పాలెం రాజయ్య, బర్ల లక్ష్మణ్, లింగంపల్లి సంజీవ్, బర్ల దివాకర్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

కోరుట్ల రూరల్: మండలంలోని అయిలాపూర్‌లో సుఖీభవ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన భారత రాజ్యాంగ వజ్రోత్సవ వాల్ పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. రాజ్యాంగం ఏర్పడి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాజ్యాంగ అక్షరాస్యత పెంపొందించుకోవాలని ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బొక్కెనపెల్లి నాగరాజు అన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు వనపర్తి క్రాంతి కుమార్, శ్రీగద్దె సూర్య కిరణ్, చిలివేరి రవి, లింగంపల్లి అంజయ్య, అనంతాచారి పాల్గొన్నారు.

తేనెటీగల పెంపకంతో అధిక ఆదాయం

జగిత్యాలరూరల్: రైతులకు తేనెటీగల పెంపకంతో అధిక ఆదాయం పొందవచ్చని పొలాస వ్యవసాయ పరిశోధన స్థానం సంచాలకులు డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. శనివారం వ్యవసాయ పరిశోధన స్థానంలో రైతులకు తేనెటీగల పెంపకంపై అవగాహన కల్పించారు. రైతులు వ్యవసాయంతో పాటు, దానికి అనుబంధ రంగంలో ముందుకెళ్తూ ఆదాయం పొందేందుకు ముందుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు వి.రత్నాకర్, వై.స్వాతి, డాక్టర్ వి.రజినిదేవి, రంజిత్‌కుమార్ పాల్గొన్నారు.

పర్యటనతో విజ్ఞానం పెరుగుతుంది



మాట్లాడుతున్న ప్రమోద్‌కుమార్

జగిత్యాల: పర్యటనలతో విజ్ఞానం పెరుగుతుందని మహిళ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రమోద్‌కుమార్ అన్నారు. శనివారం జాతీయ పర్యాటక దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థులకు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యాటక దేశాల వల్ల భారత దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి దోహదం చేస్తుందని, ఈ పర్యటన వల్ల విజ్ఞానంతో పాటు, సామాజిక, సాంస్కృతిక విషయాలపై అవగాహన కలుగుతుందన్నారు. కార్యక్రమంలో యువ టూరిజం కో–ఆర్డినేటర్ జమున, సీనియర్ అధ్యాపకులు వాసవి పాల్గొన్నారు.